# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 06-07-2024** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1.** **వైద్య రంగానికి ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.**

**2.** **రాష్ట్ర వ్యాప్తంగా బాలికల పాఠశాలల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర హోం మంత్రి వి.అనిత తెలిపారు.**

**3.** **ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఈరోజు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.**

**4.** **దేశవ్యాప్తంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నీతి ఆయోగ్ తెలిపింది**

**5.** **ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి ఈరోజు.**

==========================

వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. విజయవాడలోని యనమకుదురులో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అతిసార వంటి కాలానుగుణ వ్యాధుల నివారణకు దృష్టి సారిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో కలుషిత నీటితో అతిసార కేసులు ప్రబలుతున్నాయని, వీటిపై ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు.

-------------------------

రాష్ట్ర వ్యాప్తంగా బాలికల పాఠశాలల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర హోం మంత్రి వి.అనిత తెలిపారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలోని పలు పాఠశాలల్లో నిన్న మంత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల రక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామన్నారు. పాఠశాలల వద్ద విద్యార్థినిలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా చేస్తామని మంత్రి వెల్లడించారు.

-------------------------

ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జంతువులు నుండి మానవులకు వ్యాపించే వ్యాధులు, వాటి నివారణ పట్ల అవగాహన కలిగి ఉండాలని భీమవరం శాసనసభ్యులు పి.రామాంజనేయులు తెలిపారు. జూనోసిస్ డే సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సి. నాగరాణితో కలిసి ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువులకు ప్రతి ఏటా టీకాలను వేయించాలన్నారు.

ఈరోజు ప్రపంచ జూనోసెస్ దినోత్సవం సందర్భంగా పార్వతీపురంలోని పశు వైద్యశాలలో నిర్వహించిన ఉచిత రేబిస్ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మన్మథరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పెంపుడు జంతువుల పట్ల అవగాహనతో పాటు అప్రమత్తత ఎంతో అవసరమని తెలిపారు.

ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఈరోజు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పశువర్ధకశాఖ తిరుపతి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో పెంపుడు జంతువులకు ఉచిత టీకాలను వేశారు.శునకాలకు ఉచితంగా ర్యాబిస్ టీకాలు వేస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఈరోజు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పశువర్ధకశాఖ తిరుపతి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో పెంపుడు జంతువులకు ఉచిత టీకాలను వేశారు.శునకాలకు ఉచితంగా ర్యాబిస్ టీకాలు వేస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 18 వేల 570 రేబీస్ టీకాలు వేస్తున్నామని చిత్తూరుజిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త డైరెక్టర్ డాక్టర్.ఎం.ప్రభాకర్ తెలిపారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేస్తున్నామన్నారు. జూనోసిస్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే పెంపుడు జంతువుల విషయంలో శుచి, శుభ్రత పాటించడం చాలా అవసరమని చెప్పారు

---------------------------

దేశంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రూపొందించిన ఆకాంక్ష జిల్లాల, ఆకాంక్ష విభాగాల అభివృద్ధి కోసం సంపూర్ణతా అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నీతి ఆయోగ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆకాంక్షిత జిల్లాలలో 6 సూచికలకు, ఆకాంక్షిత విభాగాలలో మరో 6 అభివృద్ధి సూచికలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని జిల్లా అధికారులకు నీత్ అయోగ్ స్పష్టం చేసింది. జులై నుండి సెప్టెంబర్ 30 వ తేదీ వరకూ సంపూర్ణతా అభియాన్ కార్యక్రమాలని నిర్వహించాలని పేర్కొంది. కాగా ఈ కార్యక్రమం లో భాగంగా రాష్ట్రంలోని 7 జిల్లాలో 15 విభాగాలను నీతి ఆయోగ్ ఎంపిక చేసింది.

---------------------------

వెనకబడిన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా సంపూర్ణ అభియాన్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆకాంక్ష జిల్లాల ప్రాజెక్ట్ డైరెక్టర్ కే శ్రీనివాసరావు తెలిపారు. ఈ రోజు ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో నిర్వహించిన సంపూర్ణత-అభియాన్' కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి కుమార్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాటాడుతూ, సంపూర్ణత

అభియాన్ కార్యక్రమంలో రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల, స్వయం సహాయక సంఘాలకు చేయూత, గ్రామస్థాయిలోనే డిజిటల్ సేవలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నామని తెలుపుతూ..

వాయిస్ (31 సెకన్లు)

---------------------------

ఈరోజు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారతదేశ ఉప ప్రధానమంత్రిగా సేవలందించిన బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను ప్రజలు స్మరించుకుంటున్నారు. కేంద్ర వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య రైల్వే శాఖల మంత్రిగా ఆయన పనిచేశారు. ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం సాగించారు. 1908 ఏప్రిల్ 5వ తేదీన జన్మించిన ఆయన... 1986 జులై 6వ తేదీన తుదిశ్వాస విడిచారు.

---------------------------

దేశంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రూపొందించిన ఆకాంక్ష జిల్లాల, ఆకాంక్ష విభాగాల అభివృద్ధి కోసం సంపూర్ణతా అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నీత ఆయోగ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ క్యాక్రమంలో భాగంగా ఆకాంక్షిత జిల్లాలలో 6 సూచికలకు, ఆకాంక్షిత విభాగాలలో మరో 6 అభివృధి సూచికలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని జిల్లా అధికారులకు నీత్ ఆయోగ్ స్పష్టం చేసింది. జులై నుండి సెప్టెంబర్ 30 వ తేదీ వరకూ సంపూర్ణతా అభియాన్ కార్యక్రమాలని నిర్వహించాలని పేర్కొంది. కాగా ఈ కార్యక్రమం లో భాగంగా రాష్ట్రంలోని 7 జిల్లాలో 15 విభాగాలను ఎంపిక చేయడం జరిగింది.

---------------------------

బ్రిటిష్ కాలం నాటి నేర చట్టాలను సవరణ చేయడం వల్ల నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని హైకోర్టు అదనపు న్యాయవాది బి.నరసింహశర్మ అన్నారు. తిరుపతి జిల్లా ఏర్పేడులోని భారతీయ సాంకేతిక విశ్వవిద్యాలయంలో ఈరోజు నూతన చట్టాల అమలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహశర్మ మాట్లాడుతూ కొత్త చట్టాల్లో ప్రభుత్వం మహిళలు, చిన్నారులపై నేరాలకు ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. నేరాలకు లింగబేధాలు లేకుండా శిక్షపడేలా చట్ట సవరణలు చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలుపుతూ..

వాయిస్ (29 సెకన్లు)

---------------------------

ప్రముఖ జాతీయ వాది, విద్యావేత్త, భారతీయ జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ఈరోజు. 1901 జులై 6వ తేదీన కోల్కతాలో జన్మించిన ఆయన స్వాతంత్ర్యానికి ముందు 1941-42లో బెంగాల్ ప్రావిన్సు మొదటి ఆర్థిక మంత్రిగా, స్వాతంత్ర్యానంతరం కొంతకాలం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రిగా సేవలందించారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. ఆయన తన జీవితాన్ని శక్తివంతమైన భారతదేశ నిర్మాణం కోసం అంకితమిచ్చారని సామాజిక మాధ్యమం వేదికగా ప్రధాన మంత్రి కొనియాడారు. ఇలాఉండగా.. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి శ్యామా ప్రసాద్ ముఖర్జీకు నివాళులర్పించారు.

---------------------------

రాష్ట్రంలోని ఆకాంక్ష జిల్లాలు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలిపారు. ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం అమలులో భాగంగా, జిల్లాలోని మద్దికెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంపూర్ణత అభియాన్ ద్వారా నీతి ఆయోగ్ గుర్తించిన 6 అంశాల్లో 100 శాతం పురోగతి సాధించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లాలోని మూడు మండలాలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని కలెక్టర్ పేర్కొంటూ,

వాయిస్ (26 సెకన్లు)

---------------------------

కేంద్ర సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్ రేపు తిరుమలలో పర్యటించనున్నారు. ఈరోజు సాయంత్రం చెన్నై తిరుపతికి రాత్రి 9గంటలకు చేరుకుంటారు. అనంతరం తిరుమలకు చేరుకొని రేపు ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మురుగన్ దర్శించుకుంటారు. అనంతరం రేపు మధ్యాహ్నం తిరుపతిలోని ఆకాశవాణి కేంద్రంలో పత్రికా సమాచార కార్యాలయం – పిఐబి, దూరదర్శన్, ఆకాశవాణి ప్రతినిధులతో కేంద్రమంత్రి సమావేశం కానున్నారు.

---------------------------

ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, వారికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. విజయనగరంలోని టిటిడిసి నైపుణ్య కళాశాలను స్థానిక శాసనసభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి ఈరోజు మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు వారికి ఇష్టమైన రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.

======================